### ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి : పురపాలక ఐఏఎస్ అధికారి

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం గ్యారంటీల పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పురపాలక పరిపాలన ( ఐఏఎస్) అధికారి దాసరి హరిచందన అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ, రాజీవ్ గృహ కల్ప కాలనీల్లో ప్రజాపాలన కేంద్రాలను గురువారం ఐఏఎస్ అధికారి హరిచందన సందర్శించి అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బీద ప్రజల కొరకు చేపట్టిన అభయహస్తం గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఆయా సెంటర్లలో ఎమైన సమస్యలున్నాయాయని అడిగి తెలుసుకున్నారు. పోచారం మున్సిపల్‌లో ఒక్క రోజే 18 వార్డుల్లో మొత్తం 1339 దరఖాస్తులు ఆందాయని తెలిపారు. ఆడిష నల్ డైరెక్టర్ జాన్ శ్యాంసన్, చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్లు నల్లవెల్లి లక్ష్మీశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బి. హేమ, ఎ.శైలజ, మెట్టు బాల్‌రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, జి. మహేశ్, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, అబ్బవతి సరిత, మమత, సుర్వీ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఏర్ర మాధవి, రాజు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

### మ్యాతరి కృష్ణంరాజుకు డాక్టరేట్


డాక్టరేట్ పురస్కారం అందుకుంటున్న కృష్ణంరాజు

**కొడంగల్ రూరల్, డిసెంబరు 28 (ప్రభాతవార్త):** ఇంద్ర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సాహిత్య కళా సేవ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవాన్ని గురువారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు ఇందిరా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాన్యశ్రీ డాక్టర్ బి.గౌతమ్‌రాజు, నిర్మాత డాక్టర్ టైటస్ గొర్లె, డైరెక్టర్ నిస్సి మిని స్ట్రీస్ విశాఖపట్నం వారి చేతుల మీదుగా బైబిల్ యూనివర్సిటి అమెరికా సంస్థ ద్వారా గతంలో కొన్ని సేవా కార్యక్రమాలతో బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన కొడంగల్‌కు చెందిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మ్యాతరి కృష్ణంరాజుకు డాక్టరేట్ పురస్కారాన్ని అందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందించడం సంతోషదాయకం అన్నారు.

# మాది ప్రజల ప్రభుత్వం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిస్తాం**
**రాష్ట్ర సంపదను ప్రజలకు అంకితం చేస్తాం**
**అర్హులందరకీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం**


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** తమ ప్రభుత్వం ప్రజల చేత ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొనారు. గురువారం అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఈ రాష్ట్ర సంపదను ఏ ఒక్క వర్గానికో ఏ ఒక్కరికో కాకుండా ప్రజలకు అంకితం చేసి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించడమే ప్రజా పాలన ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. ఓ వర్గానికి, ఒక వ్యక్తికి సంబంధించిన ప్రభుత్వం తమది కాదని, రాష్ట్రాన్ని,సంపదను ప్రజలకు అంకితం చేసే ప్రజా ప్రభుత్వమన్నారు. గడిచిన దశాబ్ద కాలంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు కాలేదని గుర్తుచేశారు. రెండు పడకల గదుల ఇళ్ల కోసం పేద కుటుంబాలు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూశాయన్నారు. గడిచిన పదేళ్లలో రాష్ట్ర ప్రజలు నీళ్లు, నిధులు, నియామకాలు పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేర్చడానికి తమ ప్రభుత్వం ప్రజల చెంతకే వెళ్లి ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి చేపట్టిన కార్యక్రమమే ప్రజా పాలన అని ఆయన అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షత ప్రదర్శించబోమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారంటీలు ఖచ్చితంగా అందిస్తామన్నారు. ఆరు గ్యారంటీల అమలుతో రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులు,జీవన ప్రమాణాలలను మెరుగుపరచడమే ప్రభుత్వ కర్తవ్యమని అన్నారు. ఎన్నికల ముందు ప్రకటించినట్లుగానే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేసి తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఆచరణాత్మకంగా చాటి చెప్పామన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ముగిసిన గంట వ్యవధిలోపే అదే ప్రాంగణంలో రాష్ట్రంలోని మహిళలందరికి ఉచితంగా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణం కల్పించడానికి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించి దిగ్విజయంగా కొనసాగిస్తున్నామని, ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణంతో కోట్ల మంది మహిళలు లబ్ది పొందుతున్నారని వివరించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 10లక్షల రూపాయలకు పెంచడం వల్ల పేద, మద్యతరగతి వర్గాల ప్రజలకు ఎంతో లబ్ది జరుగుతున్నదని వెల్లడించారు. అభయహస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కోసం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పారదర్శకంగా దరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజా పాలన కార్యక్రమం జనవరి 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ పెడ్డి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పీపుల్స్ మార్చ్ పేరిట తాను పాదయాత్ర చేసిన సమయంలో మహిళలు వారి సమస్యలు చెప్పుకున్నారని వివరించారు. ఇందిరమ్మ రాజ్యం కావాలని ప్రజలు కోరిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి ఆర్థిక సాయం చేస్తామని ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం నేడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేసుకునే లబ్దిదారుడికి రూ.5లక్షలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. అదేవిదంగా ఇబ్రహింపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఈ రోజు నుంచి వచ్చేనెల 6తేది వరకు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల లబ్దికోసం ప్రజలు దరఖాస్తులు ఇవ్వొచ్చని, ఒకవేళ అందుబాటులో లేనివారు ఈ వారం రోజుల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా వార్డులలో ఉన్న అదికారులకు దరఖాస్తులు అందించాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు వారం రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించి రశీదు పొందాలని పేర్కొన్నారు. రేషన్ కార్డు ఉంటేనే దరఖాస్తు చేయాలని అనే నిబంధన లేదు ఆధార్ కార్డు జిరాక్స్ ద్వారా కూడా అప్లయ్ చేసుకోవచ్చని, వదంతులను నమ్మి ప్రజలు మోసపోవద్దని, అందజేసే ప్రతి దరఖాస్తును స్వీకరిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ప్రజల నుంచి తీసుకున్న దరఖాస్తులను అధికారులు జాగ్రత్తగా భద్రపరచాలని అధికారులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్, సుల్తానియా, పంచాయతీ రాజ్‌శాఖ కమీషనర్ హన్మంతు, స్పెషల్ ఆఫీసర్ శృతిఓజా, రాచకొండ పోలీస్ కమీషనర్ సుదీర్ బాబు, జిల్లా పరిషత్ సీఈవో దిలీప్ కుమార్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి ప్రభాకర్ సిపిఓ సౌమ్య, జిల్లా పంచాయతీ అదికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఇబ్రహింపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, ఎంపిడిఓ,గ్రామ సర్పంచ్ కిరణ్, ఎంపిపి రేఖ మహేందర్, జడ్పిటిసి బింగి దాస్,తదితరులు పాల్గొన్నారు.


గడ్డమల్లయ్య గూడ ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**యాచారం డిసెంబరు28,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గురువారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ,గుంగల్ యాచారం గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజాపాలన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అర్హులైన లబ్ధిదా రులందరికి అభయహస్తం పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. పేదలందరికి కాం గ్రెస్ ప్రభుత్వం అభయాస్తాం ద్వారా సంక్షేమాన్ని అందజేస్తుందని పేర్కొన్నారు. యాచారం ఎంపిపి కొప్పు సుకన్య భాష, తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపిఓ ఉమా రాణి, వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, గడ్డమల్లయ్య గూడ సర్పంచ్ అచన్న జంగయ్య, గున్‌గల్ సర్పంచ్ కాశమల్ల ఇందిరా శ్రీనివాస్, యాచారం సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

### పేదలందరికి ఆరు గ్యారంటీలు చేరే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**పరిగి ఎమ్మెల్యే రామ్మోన్‌రెడ్డి**


ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**పరిగి, డిసెంబరు28,ప్రభాతవార్త :** ప్రతిపేదవారికి ఆరు గ్యారంటీలు చేరే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోన్‌రెడ్డి అన్నారు. గురువారం బర్కత్ పల్లి, మలేమాన్ గూడా గ్రామాల్లో ప్రజా పాలన అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలవద్దకు పాలన లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేర్చటకై దరఖాస్తు స్వీకరిస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు తాము అర్హులైనటువంటి పథకాలను సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకుని రసీదు పొందాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, మహిళా భరోసా పథకం ఉద్యోగ కల్పన పథకాలన్నింటిని కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 28, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగ జరిగాయి. గురువారం మేడ్చల్ జిల్లా సంక్షేమ అధికారి, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగ జరిగిన క్రీడా పోటీల విజేతలకు డిఆర్ఓ హరిప్రియ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, డిఇఒ విజయకుమారి, జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామారావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి లు పాల్గొని దివ్యాంగ క్రీడా విజేతలకు బహుమతులను అందజేశారు. వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు కిరణ్, వినయ్, నర్సింహ్మా జిల్లా సంఘాల నాయకులు కూడ పా ల్గొన్నారు. మేడ్చల్ జిల్లాలో గల స్పెషల్ స్కూల్స్ ఎన్‌జిఒస్ అధికారులు ఉమర్‌ఖాన్, మధుసూదన్‌రెడ్డి, పాపారావు, పలువురు పాల్గొనటం జరిగింది. జిల్లా స్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడల పోటీలలో పాల్గొన్న విజేతలుగా నిలిచిన దివ్యాంగులకు,విద్యార్థులకు బహుమతులను డిఆర్ఓ హరిప్రియతో పాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు అందజేయటం జరిగింది. దీనిలో పాల్గొన్న డిఆర్ఓ హరిప్రియ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణా రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు కూడ అన్ని రంగా లలో రాణించాలని, శారీరక మనోధైర్యం, ఉల్లాసంగ ఉండటా నికి దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించటం జరిగిందని, దివ్యాంగులను ఉత్సాహపర్చటానికి ప్రోత్సహించటానికి ప్రతి భను వెలికి తీయటానికి క్రీడా పోటీలు నిర్వహించటం జరిగిం దన్నారు. వారితో పాటు డిఇఒ విజయకుమారి, జిల్లా యువజన,క్రీడల అధికారి బలరామారావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రఘునాధస్వామి, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు కిరణ్, వినయ్, నర్సింహ్మా జిల్లా సంఘాల నాయకులు, స్కూల్స్ ఎన్‌జిఒస్ అధికారులు ఉమర్‌ఖాన్, మధుసూదన్‌రెడ్డి, పాపారావు, పలువురు పాల్గొన్నారు.


దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి,పాల్గొన్న డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు,తదితరులు

# ప్రజా పాలనతో ప్రజలకు మేలు

**జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**


ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న సర్పంచు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 28, ప్రభాతవార్త**

ప్రజా పాలన కార్యక్రమంతో ప్రజలకు మేలు జరుగనుందని, అన్ని రకాల సేవలు, సౌకర్యాలు అందించాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం దోహదపడుతుందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని ఘట్‌కేసర్ మండలంలోని కాచవాని సింగారంలో ఆయనతో పాటు జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి పాల్గొని ప్రజాపాలనను ప్రారంభించి గ్రామసభలను సందర్శించారు. ఆ తరువాత కీసర మండలంలోని బోగారం, శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి, యాడారం గ్రామాల్లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో వస్తున్న ధరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ప్రజాపాలనకు సంబంధించిన లబ్దిదారులకు ఫారాలకు సరిగ్గా అందాయా వాటిని ఎలా భర్తీ చేశారు. ధరఖాస్తులు పూరించిన వివరాలను అడిగి తెలుసుకోవటం జరిగిందన్నారు. వాటికి సంబంధించి అవసరమైన వాటికి ఆయన సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు ఆరు రకాల సేవలు అందిస్తుందని దీనికి సంబంధించిన ఫారాలను ఆయా గ్రామాల్లో ముందుగానే అందజేసి వాటికి సంబంధించిన లబ్దిదారుల ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుల జిరాక్స్ కాపీలను జత చేసి ఫారాన్ని నింపి అధికారులకు అందజేయాలన్నారు. ప్రతి అర్హులైన లబ్దిదారులు ప్రజాపాలనలో ఫారాలను నింపి అధికారులకు అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, సుజాత, అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**పేదవారికి 6 గ్యారెంటీలు అమలుకు ప్రజాపాలన**

**కొడంగల్,డిసెంబర్ 28ప్రభాతవార్త** పేదవారికి 6 గ్యారెంటీల అమలు కోసమే ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్,లింగ్యానాయక్, ఎంపిపి ముద్దప్ప దేశ్‌ముఖ్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని పోచమ్మతండా, ఖాజాఅహ్మద్‌పల్లి, ప్యాలమద్ది, హుస్సేన్‌పూర్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో వారు మాట్లాడారు. అర్హులైన ప్రతి లబ్దిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలను పక్కాగా అమలు చేయడం జరుగుతుందన్నారు. స్వీకరించిన ధరఖాస్తులు ఎప్పటికప్పుడు అన్‌లైన్‌లో పొందుపర్చడం జరుగుతుందన్నారు. గురువారం నుంచి జనవరి 6వ తేది వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కాగా ధరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేకంగా కౌంటర్‌లను ఏర్పాటు చేయడంతో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ధరఖాస్తులను అందించారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ పాండు, ఎంపీఓ శ్రీనివాస్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్

**మున్సిపల్ పరిధిలో:** ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన 6 గా ్యరెంటీల అమలులో భాగంగా గురువారం పట్టణంలోని 1,2 వార్డుల్లో వడ్డర్‌గల్లీ, తెలంగ్‌వాడీల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లలో ప్రజలు ధరఖాస్తులను అందించారు. కార ్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఏఈ రాకేష్‌రెడ్డిలతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనకు విశేష స్పందన

**పంచాయతి రాజ్ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**


ప్రజా పాలన పనితీరును పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా,జిల్లా కలెక్టర్ గౌతమ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలు కోసం అభ్యర్థుల ఎంపికలో భాగంగా ఈ నెల 28వ తేది నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలనకు రంగారెడ్డి వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలోని మున్సిపాలిటీలు, మండలాలు,గ్రామాల వారీగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో భాగంగా ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. గ్రామాలు, పల్లెలు వార్డుల వారీగా ప్రజాప్రతినిధులు, అదికారులు భాగస్వాములుగా పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అందుకున్నారు. ఆయా ప్రాంతాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాల పనితీరును రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి సందీప్ కుమార్‌సుల్తానియా, జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో కలిసి పలు ప్రాంతాలలో పర్యటించి ప్రజా పాలన పనితీరును తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాలలో అట్టహాసంగా నిర్వహించారు. గురువారం నాడు 558 గ్రామ పంచాయతీలు, 16 మున్సిపాలిటీలోని వార్డులలో గ్రామ సభలు కొనసాగాయి. ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు అర్హులైన వారందరికి దశల వారీగా నిర్ణీతకాలవ్యవధిలో ఆరు గ్యారంటీల ద్వారా లబ్ధి చేకూర్చడం, సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత చేకూర్చాలనే ప్రభుత్వం లక్ష్యనాకి అనుగు ణంగా జిల్లా యంత్రాంగం ప్రజా పాలన సభల కోసం విస్తృంగా పనిచేస్తున్నారని సందీప్ కుమార్ పేర్కొన్నారు. దరఖాస్తులు ఇవ్వడానికి వస్తున్న మహిళలకు వేర్వురుగా కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖా స్తులను రిజిస్ట్రేర్లలో నమోదు చేస్తూ రసీదులను అందజేశారు. దరఖాస్తుల వివరాలను కంప్యూటరీకరణ చేసే విదంగా టీం లీడర్లు వాటిని భద్రపరిచారు. ఉదయం 8 గంటల నుంచే ప్రజా పాలన సభలతో పల్లెలు, మున్సిపాలిటీల్లో, వార్డులలో ప్రజల సందడి భారీగా కనిపించింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు భోజన విరామం. 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలకు దరఖాస్తులపై అవగాహన కల్పించారు. సభ ఆరంభంలో ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆపీసర్ శృతిఓజా, పంచాయతీ రాజ్ కమీషనర్ హన్మంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేట ఉమ్మడి మండలంలో...**

**శామీర్‌పేట, డిసెంబరు 28, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలనపై ఆరుగ్యారంటీల పథకాల కోసం ధరఖాస్తుల స్వీకరణపై సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు గ్రామసభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లిలో 762 ధరఖాస్తులు, యాడారంలో 268ధరఖాస్తులు, మూడుచింతలపల్లి మండలంలోని పోతారంలో 141 ధరఖాస్తులు, కేశ్వాపూర్‌లో 287ధరఖాస్తులు, తూంకుంట మున్సిపాల్టీ వ్యాప్తంగ అన్ని వార్డులలో 1478ధరఖాస్తులు అందినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యాడారంలో శామీర్‌పేట ఎంపిడిఓ జి.వాణి, తుర్కపల్లిలో మండల తహసీల్దార్ సత్యనారాయణ, పోతారంలో, కేశ్వాపూర్‌లో ఎంపిడిఓ వత్సలదేవి, తహసీల్దార్ వాణిరెడ్డిలు, గ్రామపంచాయతీల కార్యదర్శిలు, ప్రజాప్రతినిధులు శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, జి.కవితవేణుగోపాల్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, ఇస్తారి, ఎండి ముజీబ్, పలువురు పాల్గొనటం జరిగింది. రేషన్‌కార్డుల కోసం తెల్లకాగితంపై కూడ ప్రత్యేకంగ రాసి కార్యదర్శిలకు ఇవ్వవచ్చని తహసీల్దార్ తెలుపటం జరిగింది. గ్రామాల్లో, మున్సిపాల్టీలో ప్రజాపాలన ధరఖాస్తుల స్వీకరణకు అపూర్వ స్పందన ప్రజల నుంచి లభించటం జరిగింది. ఆయా గ్రామాల్లో కౌంటర్లు ఏర్పాటు చేసి ధరఖాస్తులను స్వీకరించారు. తుర్కపల్లి, యాడారం గ్రామాలను జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సందర్శించి ధరఖాస్తుల స్వీకరణను పరిశీలించటం జరిగింది. ఆయా గ్రామాల్లో అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడ పాల్గొనటం జరిగింది.


ప్రజాపాలన కార్యక్రమంలో ధరఖాస్తులను గ్రామం నుంచి ఎంపిడిఓ వత్సలదేవికి అందజేస్తున్న సర్పంచు వంగ హరిమోహన్‌రెడ్డి,పాల్గొన్న వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు


దరఖాస్తును స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

### ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు తీసుకునే విధంగా చూడాలి : కలెక్టర్

**ధారూర్ డిసెంబరు28,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు తీసుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని రాజాపూర్ గ్రామంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాక్రమాన్ని అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....జిల్లా వ్యాప్తంగా 114 ప్రాంతాల్లో ప్రజాపాలన కార్యక్రమం కొనసాతగుతుందని అన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని దరఖాస్తు ఫాలో వివరాలను సమగ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేది వరకు పని దినాలలో ప్రణాళిక ప్రకారం గ్రామాలలో,వార్డులలో ప్రజపాలన కార్యక్రమాలు నిర్వహించి ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల నుంచి వివిధ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని, ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. చివరి వరసలో ఉన్న లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందాలని లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఇందు కోసం 57 టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని అన్ని పథకాలకు సంబంధించిన ఒక దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశా న్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవలని తెలియజేశారు. దరఖాస్తు దారులకు తప్పనిసరిగా రశీదు అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీవో విజయ కుమారి, ఎంపిపి విజయలక్ష్మి, జడ్పిటిసి సుజాత, ఎంపిడివో చెన్నారెడ్డి, తహసీల్దార్ భువనేశ్వర్, డిఎస్‌పి నర్సింలు, సిఐ రామకృష్ణ, ఎస్ఐ సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రజల వద్ద దరఖాస్తులను స్వీకరిస్తున్న ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి, తదితరులు.

## ప్రజా పాలన కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి.**

చేవెళ్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త : ప్రజలు ప్రజా పాలన కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ముడిమ్యాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి తులసితో కలిసి పాల్గొని గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభయహస్తం కింద అర్హులైన లబ్ధిదారులు మహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకాలకు సంబంధించి దరఖాస్తులు చేసుకోవాలని సూచించాను. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల వద్దకే పాలన అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్,వార్డు సభ్యులు, నాయకులు శేరి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపాలనలో అర్హులైన లబ్దిదారులు దరఖాస్తులు ఇవ్వాలి**

**శంకర్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్దిదారులు తాము ఏపథకానికి దరఖాస్తు చేస్తున్నామో తెలుసుకుని ఆ దరఖాస్తును అందించాలని మోకిల గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్యం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలో ప్రజా పాలనకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన చేరువ చేస్తూ సంక్షేమ పథకాలకు అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోందని అన్నారు. జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయవచ్చునని అన్నారు. పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు అందజేశారు.

## ప్రజాభీష్టానికి అణుగుణంగా ప్రజాపాలన

**పరిగి ఎమ్మెల్యే టి.రామ్‌మోహన్‌రెడ్డి**

**కుల్కచర్ల; డిసెంబరు28;ప్రభాతవార్త;** ప్రజాభీష్టానికి అణుగుణంగానే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కొనసాగుతుందని పరిగి శాసనసభ్యుడు టి.రామ్‌మోహన్ రెడ్డి అన్నారు.గురువారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రజాపాలన కార్యక్రమంలో బాగంగా అభయహస్తం ఆరు గ్యారంటి పథకాల దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు హమి ఇచ్చినట్టుగా ఆరు గ్యారటీ పథకాలను అమలు దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు.సిఎం రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ బాటలో పయనిస్తుందని ఆయన తెలిపారు.ప్రజలకు సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్షమని గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి గ్యారంటి పథకాలు అందుతాయని ఆయన హమి ఇచ్చారు.అనంతర ం ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్న ఎమ్మెల్యేను స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు.అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆవిర్బావ దినోత్సవం సందర్బంగా ప్రదాన చౌరస్థాలో పార్టి జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,మండల పార్టి అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు,స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్‌రాంరెడ్డి,ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,ఎంపిటిసి ఆనందం,జనరల్ సెక్రటరి గోపాల్‌నాయక్,పంచాయతి కా ర్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి,వార్డు మెంబర్ మోత్కూరి వెంకటేష్ వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్హులందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కోట్‌పల్లి,డిసెంబరు 28, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ అన్నారు. గురువారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఎన్కెపల్లి, నాగసాన్‌పల్లి, ఇందోల్, ఒగ్లాపూర్, గ్రామాలల్లో నిర్వహించిన ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణలో పాల్గోన్ని అయన మాట్లాడారు. గత ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎంతో మంది ఎదురు చూశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెం టీలో అన్నిటిని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో మహలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, గృహజ్యోతి పథకం, ఇంది రమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం తహాశీల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ. మొదటగా ఎన్కెపల్లి గ్రామం నుంచి 207, నాగసాన్‌పల్లి గ్రామం నుంచి 292,అదే విధంగా ఇందోల్ గ్రామం నుంచి 244, ఒగ్లాపూర్ గ్రామం నుంచి 211, దరఖాస్తులు వచ్చాయని అమె పేర్కోన్నారు, ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, ఎపీయం శివయ్య, ఆర్ఐ బాగ్యలక్ష్మి, ఏఈఓ నార్మథ, లైన్‌మెన్ నరేష్, ఇందోల్ గ్రామంలో యంపీఓ ద్యానియెల్, ఏపీఓ ఎలిషా, ఏఈఓ సందీప్, రాంపూర్ ప్రధానోపాధ్యాయుడు జనార్ధ న్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ పావని,ఆర్ఐ రమేష్, సీవిల్ సప్లయ్ డిప్యూటీ తహాశీల్దార్ పరుశురాం, జాతీయ గ్రామీణ ఉపాధిహమి టెక్నికల్ అసిస్టెంట్‌లు హరి, శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ గీతిక, జూనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, పిల్డ్ అసిస్టెంట్ యాదయ్య, తదితరులు పాల్గోన్నారు,

**ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలి**

గ్రామాలల్లో ఉన్న ప్రజలందరు ప్రజా పాలనలో ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని తహాశీల్దార్ ఆశాజ్యోతి అన్నారు. గురువారం నాడు నాగసాన్‌పల్లి, ఎన్కెపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో అమె మాట్లాడారు. గ్రామ ప్రజలందరు ఆందోళన చెందకుండా ప్రతి ఒక్కరు మీ గ్రామాలల్లో నిర్వహించిన తేదిలో దరఖాస్తులు చేసుకోవాలని అమె పేర్కోన్నారు,

**ప్రజలు ఐదు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి**

**కీసర,డిసెంబరు28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఐదు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు.ప్రజా పాలనలో భాగంగా గురువారం మండలంలోని బోగారం గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను ఎవరూ బయట కొనకూడదని ప్రభుత్వమే ఉచితంగా ఇస్తుందని తెలిపారు.అర్హులైన లబ్దిదారులు గ్రామ పంచాయతీలో దరఖాస్తు పత్రాలను తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,వైస్ ఎంపిపి సత్తిరెడ్డి,సర్పంచ్ సుంకరి కవిత జైహింద్‌రెడ్డి,తహశీల్దార్ అశోక్‌కుమార్,ఎంపిడిఓ గ్యామ,ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.





మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో ధరఖాస్తు ఫారాలను అందజేస్తున్న ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి

## మేడ్చల్ మండలంలో ప్రశాంతంగా ప్రజాపాలన

**మేడ్చల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో మేడ్చల్ మండలంలో గురువారం ప్రశాంతంగా కొనసాగింది. జనవరి 6వ తేదీ వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో గురువారం ఉదయం అధికారులు అట్టహసంగా ప్రారంభించి, కార్యక్రమంలో భాగంగా అభయహస్తం పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మేడ్చల్ మండలంలో ఎంపీపీ రజితా రాజమల్లారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయిలాపూర్, బండమాదారం గ్రామాల్లో ఎంపిడిఓ పద్మావతి, మునీరాబాద్ గ్రామంలో తహసీల్దార్ శైలజ ఆధ్వర్యంలో రెండు టీంలు ఏర్పడి ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమాన్ని చేపట్టారు. మునీరాబాద్‌లో ధరఖాస్తు ఫారాల పరిపోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆ గ్రామంలో నిర్వయించిన కార్యక్రమాన్ని ఆర్డీవో రాజేష్ కుమార్ సందర్శించి పరిశీలించారు. ప్రజలు పెద్ద ఎత్తున కేంద్రాల వద్దకు తరలివచ్చి ధరఖాస్తు చేసుకున్నారు. ఎక్కువ మొత్తంలో ప్రజలు తరలిరావడంతో కేంద్రాలు కిక్కిరిసి పోయాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వయించారు. కాగా గురువారం నిర్వహించిన ప్రజాపాలనలో భాగంగా బండమాదారంలో 191 మంది, రాయిలాపూర్‌లో 226 మంది, మునీరాబాద్‌లో 440 మంది ధరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి, శ్యామల ప్రభాకర్‌రెడ్డి, గణేష్, రాయిలాపూర్ ఉప సర్పంచ్ శివలక్ష్మి, ఏఓ అర్చన, డీటీ దిలీప్, ఎంపీఓ రవి నాయక్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రజాపాలన



గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ధరఖాస్తు ఫారాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి

**మేడ్చల్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ప్రజాపాలన కార్యక్రమం గురువారం అట్టహసంగా మొదలయ్యింది. మున్సిపల్ పరిధిలోని 15 వార్డులో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయగా మున్సిపల్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. కండ్లకోయలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్ ప్రారంభించగా ఆయా వార్డులో కౌన్సిలర్లు ప్రారంభించారు. గురువారం ఉదయం మున్సిపాలిటి పరిధిలో 10 వేల ధరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా సాయంత్రం వరకు 15 వార్డుల్లో 1107 మంది ధరఖాస్తు చేసుకున్నారని మున్సిపల్ కమిషనర్ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు. కాగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో పలు వార్డుల్లో ప్రజలకు అందుబాటులో కాకుండ గల్లీల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మున్సిపల్ కమిషనర్ రాములు ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్ ఆరోపించాడు. ప్రభుత్వ పథకాలను అందరికి అమలుపరిచేలా చూడాల్సిన కమిషనరే ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వ తొత్తు అధికారిగా వ్యవహరిస్తున్నాడని, మాజీ మంత్రి మల్లారెడ్డికి అనుకూలంగా ఉంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడని ఆయన ఆరోపించాడు. అందుకు కమిషనర్ రాములు స్పందిస్తూ తాను ప్రభుత్వ అధికారినని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలా పని చేస్తానని, తనకు ఒకరికి అనుకూలంగా నడుచుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 23 వార్డుల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ దీపికా నర్సింహరెడ్డి కమిషనర్ త్రిల్లేశ్వర్ రావుతో కలిసి ప్రారంభించారు. వార్డుల వారిగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు పథకాలకు ధరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు. జనవరి 6వ తేదీ వరకు వార్డుల్లో ప్రత్యేక టీంలు ఉంటాయని, టీం అధికారులకు ధరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో ఎర్రచందనం పట్టివేత

**రూ.50 లక్షల విలువ చేసే ఎర్రచందనం స్వాధీనం**



మేడ్చల్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం

**మేడ్చల్, డిసెంబర్ 28. ప్రభాతవార్త :** అక్రమంగా తరలిస్తున్న ఎర్రచెందనం వాహానాన్ని స్వాదీనం చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం బుధవారం రాత్రి మేడ్చల్ మండల పరిధి కండ్లకోయ రింగురోడ్డు వద్ద మేడ్చల్ ఎస్ఓటి పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుం దగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డీసీఎం వాహనంలో సుమారు రూ 50 లక్షల విలువ చేసే ఎర్రచెందనాన్ని తరలిస్తున్నట్లు గుర్తించి ఆ వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. కాగా ఏలూరి నుండి నాగ్‌పూర్‌కు ఈ ఎర్రచెందనాన్ని తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వాహనంలో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, స్వాదీనం చేసుకున్న ఎర్రచెందనాన్ని అటవీశాఖ అధికారులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గ్యారంటి పథకాలను దశల వారిగా అమలు చేస్తాం.ఎమ్మెల్యే రాంమెహన్‌రెడ్డి

**దోమ.డిసెంబర్ 28 ప్రభాతవార్త.** ప్రభుత్వం అమలు చేయబోతున్న ఆరు గ్యారంటీ పథకాలను దశల వారిగాతప్పక అమలు జరుగుతాయని పర్గి ఎమ్మెల్యే టి.రాంమెహన్‌రెడ్డి అన్నారు.గురువారం నాడు దోమ మండల కేంద్రములోని గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన,ప్రజల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమములో పాల్గొన్నారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను అబివృద్ధిలోకి తెచ్చెపార్టీ అని అన్నారు.తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి వారు ఆరుగ్యారంటీ పథకాలు లబ్ధిపొందుతారని తెలిపారు. కొత్తగా రైతుభరోసా,గృహజ్యోతి, మహాలక్ష్మి, చేయుత,ఇందిరమ్మఇండ్ల కొరకు దరఖాస్తు చేయాలని అన్నారు. రేషన్‌కార్డు లేనివారు కూడ దరఖాస్తు చేస్తె పరిశీలించి కొత్తకార్డులు అందించడము జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమము డిసెంబర్ 28 నుండి జనవరి 6 తేది వరకు ఉంటుందని,అని దరఖాస్తులు సమయానికి ఇవ్వని వారు గ్రామ పంచాయతీ కార్యాలయములో ఇవ్వవచ్చని,ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు.ఈ సందర్బముగ గురువారం నాడు దోమ,పోతిరెడ్డి పల్లి,ఉట్‌పల్లి,గుండాల్,కొత్తపల్లి,దొంగయెన్కెపల్లి,గూడుర్, గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో దరఖాస్తు స్వీకరణ కార్యక్రమము చేశారు.ఈ కార్యక్రమములో దోమ యంపిపి అనుసూయ,సర్పంచ్ రాజిరెడ్డి,గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్,కోఆప్షన్ ఖాజపాషా,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మాలివిజయకుమార్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య,ప్రత్యేక అదికారులు,తదితరులు పాల్గొన్నారు.



కొందుర్గు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## అందరి కోసమే అభయహస్తం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొందుర్గు, డిసెంబర్ 28, (ప్రభాతవార్త) :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమము కోసమే రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రజలను కోరారు. నేడు స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచి కావాలి ఆదిలక్ష్మీ యాదయ్య అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అభయ హస్తం ధరఖాస్తు ఫారాలను నిరుపేదలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని వర్గాలలోని అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఆశయంతోనే ముందుగా అభయహస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. అర్హులైన వారందరు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అంచల వారిగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఇండ్లు ఇవ్వాలేదన్నారు. తమ ప్రభుత్వం ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామన్నారు. అధికారులందరూ పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటమాదవరావు, డీప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయలక్ష్మీ, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంఈఓ కృష్ణారెడ్డి, ట్రాన్స్‌కో ఏడీ మాధవులు, డీఈఈ యాదయ్యగౌడ్, సబ్ ఇంజనీర్ కృష్ణ, డీప్యూటీ తహసీల్దార్ కృష్ణయ్య, నాయకులు కృష్ణారెడ్డి, అంజిరెడ్డి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చాం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్**



పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**షాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగానే అధికారంలోకి వచ్చామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం షాబాద్ మండల కేంద్రంలోని పార్టీ నాయకులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....నాడు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి నేడు గడీల పాలన సామ్రాజ్యాన్ని కూలదోసి సామన్య ప్రజలకు స్వేచ ్ఛను ప్రసాదించిన అదు భుతమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. 1885లో బొండాయిలో 72మందితో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్లుగా ఈదేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నిలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు, పార్టీలోని నాయకులు కారణమన్నారు. దేశానికి సా ్వతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60ఏళ్ల ఆకాంక్షను తీర్చిన అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమైందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగానే అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు తీసుకెళ్లి రాహుల్‌గాంధీని ప్రధానిని చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో బీసీసెల్ మండల అధ్యక్షులు చంద్రయ్య, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, నాయకులు రవీందర్, శ్రీరాంరెడ్డి, ఖాజామియా, రాహుల్‌గుప్తా, గౌరీశ్వర్, గౌతం, రాజు, చంద్రారెడ్డి, తౌఫిక్, ఏకాంబర్‌రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, రమేష్, రామస్వామి తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోనే పేదలకు న్యాయం

**షాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోనే తెలంగాణ రాష ్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా షాబాద్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం ఇస్తున్న గ్యారంటి పథకాలు అర్హులందరికి అందుతాయని, ఇదే ప్రజాపాలన ఉద్దేశ్యమన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ల నిర్వీర్యమైందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష ్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ఆరు గ్యారంటి పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో అనురాధ, సర్పంచ్ తమ్మలి సుబ్రమణ్యేశ్వరీరవీందర్, బీసీసెల్ మండల అధ్యక్షులు చంద్రయ్య, నాయకులు శ్రీరాంరెడ్డి, రాహుల్‌గుప్తా, ఖాజామియా, గౌరీశ్వర్, గౌతం, రాజు, కిషోర్ తదితరులు ఉన్నారు.

## అర్హులందరికి ఆరు గ్యారంటీలు

**షాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణలో అధికారులు పారదర్శకత పాటించి అర్హులందరికి లబ్దిచేకూరేలా చూడాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి పామెన భార్గవరామ్ అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజపల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటి పథకాలను అర్హులైన లబ్దిదారులకు పార్టీలకతీతంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కొంతమంది అధికారులు బీఆర్ఎస్ నాయకులకు సానుకూలంగా ప్రవర్తిస్తూ కాంగ్రెస్ నాయకులను, ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి నాయకులను పక్కన పెట్టి కార్యక్రమాలు నిర్వహించడం అధికారులకు సమంజసం కాదన్నారు. ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వామ్యం చేయాల్సని కోరారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలి: పావని

**ఘట్‌కేసర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె కమీషనర్ సాబేర్‌ఆలీతో కలిసి వార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభయహస్తం ధరఖాస్తుల పంపిణీని ప్రారంభించారు. జనవరి 6 వతేదీ వరకు ప్రజాపాలన జరుగుతుందని ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి ధరఖాస్తులను అందజేయాలని ఆమె సూచించారు. ఆయా వార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో పాటు కౌన్సిలర్లు, వార్డు అధికారులు పాల్గొని ప్రజలకు ధరఖాస్తులను అందజేశారు. ఈసందర్బంగా 18 వార్డుల్లో పలు సంక్షేమ పథకాల కోసం ప్రజలు 1,503 ధరఖాస్తులను అందజేశారు. కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, చిల్కూరి హేమలత, బర్ల శశికళ, కడుపోల్ల మల్లేష్, మేకల పద్మారావు, బత్తుల నరేశ్‌యాదవ్ పాల్గొన్నారు.



ప్రజల నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు

## పేదల ముఖాల్లో చిరునవ్వే మా ధ్యేయం

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, డిసెంబర్ 28, (ప్రభాతవార్త) :** పేదల ముఖాల్లో చిరునవ్వు కనిపించేలా అభివృద్ధి, సంక్షేమ పథకాలు వారికి అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన 6 గ్యారటీంలను అర్హులైన పేద ప్రజలకు అందజేయాలనే ముఖ్యలక్ష్యంతో ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా నేడు నియోజకవర్గంలో ప్రారభించడం జరిగిందని ఆయన వివరించారు. ఫరూక్‌నగర్ మండల కేంద్రం, ఎలికట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీ, ఆర్డీఓలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ... అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు అందడానికి ఈ ప్రజాపాలన కార్యక్రమం ఎంతగానో ఉపయోపగపడుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ప్రజల నుంచి ధరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వామని ప్రజల కోసం వారి వద్దకే రావడం జరిగిందని, పారదర్శకతో కూడిన పరిపాలన, అవినీతికి ఆస్కారం లేని పనితీరుతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఆయన వివరించారు. గత ప్రభుత్వ పాలనలో గడిచిన 10 ఏళ్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఇకపై వారికి నచ్చిన విధంగానే పాలన కొనసాగనున్నాట్లు ఆయన తెలలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనను తలపిస్తుందని రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసి ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకుంటారని ఆయన కొనియాడారు. పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఆర్డీఓ వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారిని డాక్టర్ జయలక్ష్మీ, ఎంపీడీఓ వినయ్‌కుమార్, తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు పోటెత్తిన లబ్ది దారులు

**మొదటి రోజు 1915 ధరఖాస్తులు**



ప్రజా పాలనలో ధఖాస్తును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రజా పాలన కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల కోసం ధరఖాస్తు చేసుకునేందుకు లబ్ది దారులు పోటేత్తారు. మున్సిపల్ పరిధిలో మొదటి రోజు 1వ వార్డు నుండి 6వ వార్డు వరకు ఆయా వార్డులలో చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో 1915 ధఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ప్రారంభించారు. ఆయా వర్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ధరఖాస్తు కేంద్రాలను ఎమ్మెల్యే సందర్శించారు. లబ్దిదారుల నుండి దరఖాస్తులను ఎమ్మెఎలయ స్వీకరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిద సంక్షేమ పథకాల కోసం లబ్దిదారులు ధరఖాస్తు చేసుకున్నారు. మరోవైపు మున్సిపల్ పరిధిలో 6 వార్డులలో ఏర్పాటు చేసిన దరఖాస్తు కేంద్రాలలో 1వ వార్డులో 417, 2వ వార్డులో 341, 3వ వార్డులో 341, 4వ వార్డులో 252, 5వ వార్డులో 324, 6వ వార్డులో 240 ధఖాస్తులు స్వీకరించినట్లు మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డి తెలిపారు.

## అర్హులందరికి ఆరు గ్యారంటిల పథకాలు

**కొత్తూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారంటి పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ మామిడి వసుం ధరమ్మ, ట్రబుల్ షూటర్ మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాం సుందర్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సర్పంచ్ మామిడి వసుంధరమ్మతో కలిసి మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ.... పెంజర్లలో ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం క్రింద ఆరు గ్యారంటి పథకాలను ప్రకటించడం ఎవరూ అనుకోలేదని, ఇది ధైర్యం కలిగిన ప్రభుత్వమని, కొత్త ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారంటిలపైనే మొదటి సంతకం చేశారన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, ఉపసర్పంచ్ పాముల రమేష్, ఎంపీటీసీ దేశాల అంజమ్మ, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, అగ్రికల్చర్ ఏవో గోపాల్‌నాయక్, ఏఈ హేమంత్, ఇరిగేషన్ ఏఈ రవీందర్‌రెడ్డి, ఎలక్ట్రికల్ ఏఈ సాయికృష ్ణ, వార్డు సభ్యులు రాధిక, శారధ, పద్మారెడ్డి, అమృత, గణేష్, పెంటమ్మ, సాయిలమ్మ, జంగయ్య తదితరులు ఉన్నారు.

**అమ్మవార్ల ఆలయాలు పునర్నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు**

**కొత్తూర్, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** అమ్మవార్ల దేవాలయాలు పునర్నిర్మాణంకు మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేంద ర్‌యాదవ్, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూర్ పురపాలికలో అమ్మవార్ల దేవాలయాలు పుననిర్మాణం కోసం మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ.... అమ్మవారుల ఆలయాలు అభివృద్ధి కోసం ఆలయాలను పునర్‌నిర్మించడానికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, యజ ్ఞ,హోమాలు నిర్వహించారు. పాత ఆలయాలను తొలగించి నూతనంగా నిర్మించి ప్రాణ ప్రతిష ్టపన చేయిస్తామన్నారు. మాజీ ఎంపీపీ జె.వేణుగోపాల్‌గౌడ్, కె.సదానందం గౌడ్, మాజీ సర్పంచులు జె.సుదర్శన్‌గౌడ్, జె.జగన్, ఎంపీటీసీలు కృష ్ణ, నాగరాజుచారి, కృష ్ణగౌడ్, కౌన్సిలర్లు బ్యాగరి యాద య్య, మాదారం నర్సింలుగౌడ్, జె.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు టి.శ్రీనివాస్‌రెడ్డి, ఎం.ప్రభాకర్‌రెడ్డి, బి.కృష ్ణయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, కర్రోళ్ల సురేందర్ స్వాములు, దాసరి నర్సింహ్మాస్వామి, చిన్నారెడ్డిస్వామి, నరసింహస్వామి, మేకల రాఘవేందర్‌యాదవ్‌స్వామి, మేకల కుమార్‌యాదవ్, కొండారెడ్డి, సాగర్ మహిళలు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## ప్రజాపాలనతోనే సమస్యలు పరిష్కారం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటి పథకాల కోసం సామాన్య,నిరుపేద ప్రజలు ఎవరికి మస్కా కొట్టవలసిన పనిలేదని, అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఇదే ప్రజాపాలన ఉద్దేశమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండలంలోని చైతన్యనగర్, నర్సాపూర్, గొట్లపల్లి తదితర గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం అధికారుల, నాయకుల చుట్టు తిరగవలసిన పనిలేదని, అధికారులే స్వయంగా మీ వార్డులకు వచ్చి నేటి నుంచి వచ్చె నెల ఆరవ తేదివరకు దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. ప్రజలు తమకు కావలసిన ఐదు గ్యారెంటీ పథకాలతో పాటు పింఛన్, రేషన్ కార్డులు తదితర వాటికోసం దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైందని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో పేదలు అభివృద్ధి చెందెందుకు సిఎం రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళిక రూపొందించారని అన్నారు. ఇల్లు లేని వారికి ఇండ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర లబ్ది జరిగే కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, మీ ఇంటికే సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. నోడల్ అధికారి లలితకుమారి, ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, జడ్‌పిటిసి ధారాసింగ్, తహసిల్దార్ కిషన్, మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్, అంజిలయ్య, డీటి మహేష్, ఆర్ఐ రాజురెడ్డి, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## స్వంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్ల వద్ద ఇండికేషన్లు వేయించిన సర్పంచ్


మంబాపూర్‌లో స్పీడ్ బ్రేకర్ల వద్ద ఇండికేషన్లు వేయిస్తున్న సర్పంచ్

**పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** స్వంత ఖర్చులతో స్పీడ్ బ్రేకర్ల వద్ద ఇండికేషన్స్( మార్కు) వేయించి సర్పంచ్ తన ఉదారతను చాటుకున్నారు. స్పీడ్ బ్రేకర్ల వద్ద సూచిక బోర్డులు లేక వాహనదారులు ప్రమాదానికి గురవుతున్న విషయం తెలుసుకున్న పెద్దేముల్ మండలం మంబాపూర్ సర్పంచ్ ఆర్.శ్రావన్ గురువారం తన స్వంత ఖర్చులతో ప్రధానరోడ్డుపై స్పీడ్ బ్రేకర్ల వద్ద ఇండికేషన్స్(మార్కు) వేయించారు. వాహనదారుల పట్ల తన స్వంత ఖర్చులతో ఇండికేషన్స్ వేయించి సర్పంచ్ ఉదారతను చాటుకోవడంతో పలువురు అభినందనలు తెలిపారు.

## నాయకులం కాదు ప్రజా సేవకులం

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జిల్లెడు చౌదరిగూడ, డిసెంబర్ 28,(ప్రభాతవార్త):** ప్రజలందరిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నాయకులం కాదని వారి సేవకులమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు రాష్ట్రాన్ని పాలించి ప్రజా వ్యవస్థను చిన్నాభిన్నం చేసింతని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు రోజులకే రెండు పథకాలను అమలు పరిచిందని అన్నారు. కేవలం 20రోజులకే ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు పరిచేం దుకు ప్రణాళికలు తయారు చేస్తుందన్నారు. ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన పెర్కొన్నారు. పార్టీలకు అతీతంగ ప్రభుత్వ పథకాలు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల వద్దకు పాలన వస్తుందని ఆయన వివరించారు. గ్రామాల్లోని పేద ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్యేశ్యంతో వారి వద్దకు వెలిన్ల ధరఖాస్తులు తఈసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఆర్‌డిఓ వెంకటమాధవరావు, ఎంపిడిఓ మహెష్‌బాబు, సర్పంచ్ గూడ వెంకటస్వామి, ఉప సర్పంచ్ అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణా రెడ్డి, బిసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీ టిసిల సంఘం మండల అధ్య క్షుడు సత్యనారాయణ రెడ్డి, ఎంపిటిసి రజిత, సర్పంచ్‌లు బాల్‌రాజు, గోపాల్, అంజనేయులు, ఎజాజ్ ఆలీ, గిరిధర్ గోపాల్, భరత్, అన్వర్, రవి,శశిధర్ పాల్గొన్నారు.

## నారపల్లిలో బీటీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో నిర్మాణంలో ఉన్న బీటీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి గురువారం పరిశీ లించారు. నారపల్లి శివాజీ నగర్ కాలనీలో 15 వ ఆర్థిక సంఘం నిధులు అంచనా వ్యయం దాదాపు 30 లక్షల రూపాయలతో నిర్మి స్తున్న బీటీ రోడ్డు పనులను చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. చైర్మన్‌తో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్ సుర్వీ రవీందర్ గౌడ్, ఏఈ. నరేశ్ పాల్గొన్నారు.

## అర్హులందరికి ప్రభుత్వ గ్యారంటీ పథకాలు అందుతాయి

**శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి**

**శంకర్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభయ హస్తం గ్యారంటీ పథకాలు అన్నీ అర్హులైన వారందరికి అందుతాయని శంకర్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం సందర్బంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి పాల్గొన్నారు.ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరువ చేసే క్రమంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. అర్హులందరు తమ దరఖాస్తులను స్వయంగా అందించాలని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ వెంక్రటామ్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.


దరఖాస్తుల స్వీకరణను ప్రారంభిస్తున్న కౌన్సిలర్ లక్ష్మణ్

## అభయ హస్తంకు విశేష స్పందన

**ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం 6గ్యారంటీల స్కీంకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చింది. అర్హులైన ప్రజలు 5గ్యారంటీ స్కీంలను పొందడానికి ప్రభుత్వం గురువారం నుండి దరఖాస్తులను ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టింది. అందుకనుగుణంగానే అధికారులు దరఖాస్తుల స్వీకరణ కేంద్రాల వద్ద కావలసిన ఏర్పాట్లను ఒకరోజు ముందుగానే చేసేశారు. ప్రత్యేక కేంద్రం వద్ద మూడు కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఉదయం నుండే ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో కేంద్రాల వద్ద బారులు తీరి నిలిచిపోయారు. ప్రభు


మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌కు అభయ హస్తం దరఖాస్తు పత్రం గురించి వివరిస్తున్న కమీషనర్ శ్యాంసుందర్

త్వం సమకూర్చిన దరఖాస్తూ పత్రాలలో ప్రజలు ఏపథకాన్ని ఆశిస్తున్నారో తెలుసుకుని దరఖాస్తులను కేంద్రంలోని అధికారులు నింపి దానికి సబంధించిన రసీదును దరఖాస్తుదారునికి తిరిగి అందజేశారు. ప్రజాప్రతినిధులు, మండల అధికారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా అయ్యప్పపడి పూజ

**ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని 15వవార్డు శివాలయం కాలనీలో గురువారం అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వామి రఘు తన నివాసంలో పూజను ఏర్పాటు చేయగా అయ్యప్పమాలధారణ స్వాములతోపాటు సాధారణ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. పూజాస్థలిని అందమైన పుష్పాలతో అలంకరించి ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు భక్తిశ్రద్దలతో అయ్యప్పస్వామికి పూజలు చేశారు. కీర్తనలు, భజనలతో అయ్యప్పస్వామి నామస్మరణతో శివాలయం పరిసర ప్రాంతాలు మారుమ్రోగిపోయాయి. పడిపూజతో ఆప్రాంతమంతా ఆధ్యాత్మికత వాతావరణం సంతరిం చుకుంది.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం


ఆమనగల్లులో పార్టీజెండాను ఎగురవేస్తున్న టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త:** శతాబ్ద చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాసంక్షేమం సాధ్యమని టీపీసీసీ సభ్యులు, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, దేశంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి దేశఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని ఆయన కొనియాడారు. గురువారం ఆమనగల్లు పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మాతో కలిసి పాల్గొన్నారు. ఈమేరకు కాంగ్రెస్‌పార్టీ జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. మితాయిలు పంచి పెట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలు, ఆశయాలపై ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కాంగ్రెస్‌పార్టీ ఎంతో కీలక పాత్ర వహించిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో అభయహస్తం ఆరు గ్యారంటీలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, నర్సింహ్మాలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, రాములు, వస్పుల శ్రీశైలం, తాలూకా ప్రధాన కార్యదర్శి అలీమ్, అబ్దుల్ ఖాదర్, కాలె మల్లయ్య, కృష్ణ, వస్పుల శ్రీకాంత్, వాటర్ బాబా, గాజుల సురేష్, నాజర్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఫరీద్ తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణతో విద్యనభ్యసించండి


బహుమతులు అందజేస్తున్న ఎస్సై బల్‌రాంనాయక్

**ఆమనగల్లు, డిసెంబర్28, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణను అలవర్చుకుని విద్యనభ్యసిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఆమనగల్లు ఎస్సై బల్‌రాంనాయక్ అన్నారు. ఉన్నత లక్ష్యాల కోసం కలలు కనాలని వాటిని సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని అన్నారు. జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో పోలీస్ అధికారి బల్‌రాంనాయక్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. గత వారంలో జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 6నుండి 10 వరకు విద్యార్థులకు చూచిరాత పరీక్షలు నిర్వహించారు. దానిలో గెలుపొందిన వారికి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో బహుమతులు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

**..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 28, ప్రభాతవార్త**

ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తే చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగ ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని కాచవానిసింగారం గ్రామంలోని సర్వేనెంబరు 66ను ఆయన అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ పరిధిలో ఎంత ప్రభుత్వ భూమి ఉందని,అందులో ఎంత భూమి కబ్జాకు గురైందని అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి గుడిసెలు తదితర వాటివి ఉన్నట్లు అయితే వెంటనే తొలగించాలన్నారు. ప్రభుత్వ భూముల్లో అధికారులు ప్రభుత్వ భూమి సర్వేనెంబర్లు అని బోర్డులు పెట్టాలని ఆయన సూచించారు. దీంతో పాటు పెన్సింగ్ కూడ ఏర్పాటు చేయాల్సిందిగ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ భూములను పరిశీలించిన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## ప్రజాపాలనతోనే సమస్యలు పరిష్కారం

**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి**

**పెద్దేముల్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటి పథకాల కోసం సామాన్య,నిరుపేద ప్రజలు ఎవరికి మస్కా కొట్టవలసిన పనిలేదని, అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఇదే ప్రజాపాలన ఉద్దేశమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం పెద్దేముల్ మండలంలోని చైతన్యనగర్, నర్సాపూర్, గొట్లపల్లి తదితర గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల కోసం అధికారుల, నాయకుల చుట్టు తిరగవలసిన పనిలేదని, అధికారులే స్వయంగా మీ వార్డులకు వచ్చి నేటి నుంచి వచ్చె నెల ఆరవ తేదివరకు దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. ప్రజలు తమకు కావలసిన ఐదు గ్యారెంటీ పథకాలతో పాటు పింఛన్, రేషన్ కార్డులు తదితర వాటికోసం దరఖాస్తులు చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 20 రోజుల్లోనే ఆరు గ్యారెంటి పథకాలను అమలు చేసేందుకు సిద్ధమైందని అన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాల్లో పేదలు అభివృద్ధి చెందెందుకు సిఎం రేవంత్‌రెడ్డి పక్కా ప్రణాళిక రూపొందించారని అన్నారు. ఇల్లు లేని వారికి ఇండ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు తదితర లబ్ది జరిగే కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని, మీ ఇంటికే సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి లలితకుమారి, ఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, జడ్‌పిటిసి ధారాసింగ్, తహసిల్దార్ కిషన్, మాజీ మునిసిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు శోభారాణి, మండల పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, మాజీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి, నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుద్రారం మహిపాల్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ప్రవీన్‌కుమార్, అంజిలయ్య, డీటి మహేష్, ఆర్ఐ రాజురెడ్డి, ఆయా శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు నందిగామలో ప్రజలు బ్రహ్మారథం

**-ఆరు గ్యారెంటీల అమలకు శ్రీకారం**

**నందిగామ డిసెంబరు28,ప్రభాతవార్త :** నూతనంగా కొలువుతీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు కోసం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం నందిగామ మండలంలోని ఆయా గ్రామాలలో పండగ వాతావరణంలో కొనసాగింది.నందిగామ మండల కేంద్రంలో గురువారం నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్భాటంతో శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో బాల్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం వచ్చే నెల జనవరి ఆరవ తేది వరకు కొనసాగుతుందని చెప్పారు. జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,దేపల్లే కూమరస్వామి గౌడ్,ఉప సర్పంచ్ మేక్కొండ కుమార్ గౌడ్,గ్రామ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నరసింహులు యాదవ్,మండల కాంగ్రెస్ నాయకులు జిల్లెల బాల్ రెడ్డి,బొమ్మగల నరసింహులు తదితరులు ఉన్నారు.

## మేం ఆరు గ్యారంటీలు ఇస్తే...మీకెందుకు కడుపు మంట

**-ప్రజాపాలన సభలో జడ్పివైస్ చైర్మన్‌పై నిప్పులు చేరిగిన కాంగ్రెస్ ఎంపిటిసిలు**

**నందిగామ డిసెంబరు28,ప్రభాతవార్త :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మా అధినేత సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారంటీ పథకాలను ప్రజా పాలన పేరిట అమలు పరిస్తే మీకెందుకు కడుపు మంట అని నందిగామ ఎంపిటిసిలు చంద్రాపాల్ రెడ్డి,కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార్ గౌడ్,పలువురు కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయాస్తాం 6 గ్యారంటీలకు నందిగామ మండల కేంద్రంలో గురువారం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించింది.ఈ కార్యక్రమానికి ప్రోటోకాల్ పరంగా హాజరైన జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ,సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,ముగ్గురు ఎంపిటిసిలు ,అధికారులు హాజరైయ్యారు .ప్రారంభోత్సవ కార్యక్రమానికి కాస్త ఆలస్యంగా వచ్చిన జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్‌ను డాష్‌పైకి రావాలని సభను ఉద్దేశించి మాట్లాడాలని సభా వేదికపై నుండి అధికారులు విన్నవించిన ఆ మాటలను తోసిపిచ్చారు.పైగా మీ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు పరచడం సాధ్యమాని ఆయన నోరు జారవిడిచారు.దీంతో సభ వేదికలో ఉన్న ఎంపిటిసిలు,కాంగ్రెస్ నాయకులు,స్పందిస్తూ మాటల వాగ్వాదం స్వల్ప ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది.జడ్పివైస్ చైర్మన్ మాటలతో రెచ్చిపోయిన ఎంపిటిసిలు ఆయనను ఉద్దేశించి మాట్లాడుతూ....మీరు,మీ ప్రభుత్వం పది సంవత్సరాలు ఏలింద్రు,మేమెప్పుడైనా మీ పథకాలను వ్యతిరేకించామా? రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకున్నామా? మీకు ఇంకా పదవి వ్యామోహం తగ్గలేదా? మా ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలను ఇస్తే ఎందుకు మీకు కడుపు మంట? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఏర్పడి నెలరోజుల లోపే ప్రజాపాలనలో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ పథకాలకు శ్రీకారం చుట్టిందని,తెలంగాణ వాదిగా ,ప్రజాప్రతినిధులుగా గరించి స్వాగతించాలని హితువు పలికారు.ప్రజాప్రతినిధిగా అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడ్డంకులుగా మారి ఇబ్బందులను సృష్టించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని,జరిగినదంతా మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

## భూతల స్వర్గాన్ని తలపిస్తున్న మహేశ్వర మహాపిరమిడ్

**కడ్తాల్, డిసెంబరు 28 ప్రభాతవార్త :** ఈ భూమి మీద విశ్వనియమాలు సకల ప్రాణికోటికి ఒక్కటేనని పిఎస్ఎస్ఎం గ్లోబల్ ఫౌండర్ పరిమళ పత్రీ అన్నారు. ది హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ ట్రస్టు ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వర పిరమిడ్‌లో జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం 11 రోజుల వేడుకలు భూతల స్వర్గాన్ని తలపిస్తున్నాయి. గురువారం ప్రపంచ నలుమూలల నుంచి ధ్యానులు హాజరై పత్రీజీ శక్తిస్థల్ వద్ద నివాళులర్పించారు. ఉదయం 5 గం.ల నుంచి 8 గం.ల వరకు నిర్వహిస్తున్న ప్రాత:కాల ధ్యానానికి వేలమంది ధ్యానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిమళ పత్రి మాట్లాడుతూ పత్రీజీ శక్తి స్థల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇన్నింటిలో మంచిని చూడటమే నిర్వాణ స్థితి అని అన్నారు. నేను ఆత్మనని ఎప్పుడైతే ఎరుకతో ఉంటామో భయరహిత జీవితం అనుభవంలోకి వస్తుందని అన్నారు. ఆధ్యాత్మికతతోనే సరియైన మిత్రుత్వం లభిస్తుందని అన్నారు. బ్రహ్మర్షి పిరమిడ్ లక్ష్మి రచించిన దివ్య మాతృత్వం అనే పుస్తకాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ బాలకృష్ణ, పిఎంసి ట్రస్టు ఛైర్మన్ దాట్ల హనుమంతరాజు, కిషన్‌రెడ్డి, మారం శివప్రసాద్, నవకాంత్, రాయ జగపతి రాజు తదితర సీనియర్ పిరమిడ్ మాస్టర్లు పాల్గొన్నారు.

## బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కడ్తాల్, డిసెంబరు 28 ప్రభాతవార్త :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ జెండాను ఆవిష్కరించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణకు జన్మనిచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల సబ్బండ జాతుల కలయికే కాంగ్రెస్ పార్టీ అన్నారు. భారతదేశ చరిత్రలో సుదీర్ఘ అనుభవం గల కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాల కోసం ఎన్నో త్యాగాలు చేసిందని పేర్కొన్నారు. స్వాతంత్ర భారతదేశాన్ని సాధించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం అనేక చట్టాలను, సంక్షేమ పథకాలు అమలు చేస వారి అభివృద్ధి కోసం పాటుపడిందన్నారు. టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, ఎంపిపి కమ్లి మోత్యానాయక్, సింగిల్ విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, పార్టీ మండల ఉపాధ్యక్షుడు మాలే మల్లేష్, వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య, సత్యం యాదవ్ బుచ్చయ్య, ఇక్బాల్‌పాషా, భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్, వేణుపంతులు, జంగీర్ అలీ, శ్రీను, ఆజర్ అలీ, అశోక్, క్యామ రాజేష్, మహేష్, శ్రీను, శేఖర్, జవహర్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ మండ అధ్యక్షులు హీరాసింగ్, శబ్బుద్దన్, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఇమ్రాన్‌బాబా, రాజేందర్‌గౌడ్, గంజి చందు, నరేష్, సేవ్యా, మల్లేష్, సత్యం,గణేష్, మణి, లక్ష్మణ్, సురేష్ పాల్గొన్నారు.


ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

## మాది ప్రజల ప్రభుత్వం..అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజాసేవకులు

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజాల ప్రభుత్వం ప్రారంభమయ్యిందని..అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలసేవకులని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజాపాలన ఉద్దేశమన్నారు. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, దండుమైలారం గ్రామల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఏవైనా సంక్షేమ పథకాలు కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వచ్చేదని..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని తాము ప్రజల వద్దకే వచ్చి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాడిన ఇరవై రోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టడాన్ని ఆయన అభినంధించారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన రేషన్ కార్డులు తప్ప పదేళ్లపాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డులు కూడ ఇవ్వలేదని విమర్శించారు. ప్రజలు రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలను విజవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం జనవరి 6వ తేదీ వరకు జరుగుతుందని ప్రజలు ఇబ్బందులకు గురికావద్దన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని తమ ప్రజా ప్రభుత్వంలో అన్ని సమస్యలు తీరుతాయని హామీనిచ్చారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, కౌన్సిలర్ బర్ల మంగజగదీశ్వర్, మున్సిపల్ కమీషనర్ రవీంద్రసాగర్, నాయకులు గురునాథ్ రెడ్డి, ఈసి శేఖర్ మామ, గౌస్ పాష తదితరులున్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల లెక్కలు ఇవ్వండి

**ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ అనంతరెడ్డి**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** ఇటీవల జరిగన సాధరణ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చు చేసిన లెక్కలు ఇవ్వలని ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డిఓ అనంతరెడ్డి అభ్యర్థులను కోరారు. అభ్యర్థులు ఎన్నికల్లో చేసిన ఖర్చులు ఏ,బి,సి బుక్స్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్, బిల్లులు నేడు ఉదయం 11:00గంటల వరకు ఇబ్రహీంపట్నం ఆర్టీఓ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరు ప్రజాపాలన దరఖాస్తు చేసుకోండి

**మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ప్రజాపాలన దరఖాస్తు చేసుకొవాలని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, మాజి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన కార్యక్రమంలో ఎకరాకు ఏడాదికి రూ.15వేలు, కౌలు రైతులకు రూ.12వేలు, కొత్త పింఛన్‌లు. మహిళలకు ప్రతి నెల రూ.2500, వంట గ్యాస్ రూ.500, ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు వంటి పథకాలకు దరఖాస్తు చేసుకొవాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లోని పంచాయితీ కార్యాలయం వద్ద, మున్సిపాలిటీలోని వార్డుల్లో అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, గ్రామల్లో వార్డుల్లో, మున్సిపాలిటీల్లో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసే విధంగా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి చేయాలని ఆయన సూచించారు.

## ప్రజాసమస్యల పరిష్కారంకోసమే ప్రజాపాలన : ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి

**పూడూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ప్రజాసమస్యల పరిష్కారంకోసమే నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.6 గ్యారంటీల అమలుకోసం గురువారం పూడూరు మండలకేంద్రంలో ప్రజాపాలన గ్రామసభను ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన ప్రసంగిస్తూ శాసనసభ ఎన్నికలముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంకోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. తెల్లరేషన్‌కార్డు కలిగిఉన్నా,లేకపోయిన పేదలందరు ఇట్టి కార్యక్రమంలో మహాలక్ష్మి,రైతుబరోసా,గృహజ్యోతి ఇందిరమ్మ ఇండ్లు,చేయూత పథకాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని వివరించారు. ప్రజలనుండి వచ్చిన దరఖాస్తులు పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను ఎంపికచేయడం జరుగుతుందని తెలిపారు.తాము ఎన్నికల సమయంలో ఇచ్చినహామీ ప్రకారం రైతుబరోసాకింద ఎకరానికి ప్రతి రైతుకు రూ.15వేలు,కౌలు రైతులకు,భూమిలేని ఉపాదిహామీ జాబ్‌కార్డు కలిగిన కూలీలకు రూ.12వేలు, తెల్లరేషన్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 2వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు,ఆసరా పింఛన్ కింద వృద్ధులకు రూ.4వేలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటు అయ్యే నేవీరాడార్‌కు తనహయంలో ప్రతిపాదనలు పంపలేదని,గ్రామ ప్రజల తీర్మానం మేరకు గత రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలే నిర్ణయించిదని,అనవసరంగా తనపై ఆరోపణలు చేయడం తగదన్నారు.తాను శివుడి భక్తుడనే నని, గ్రామ ప్రజల కోర్కెమేరకు దామగుండం రామలింగేశ్వరాలయ భూములను రక్షిస్తానని,మండల కేంద్రానికి,దామగుండానికి తారురోడ్డు వేయించేందుకు తనకు వచ్చిన నిధులనుండి మొదటి ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం దామగుండం పరిరక్షణకోసం స్థానికులు ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసినస్థానిక సర్పంచ్ నవ్యానర్సింహ్మారెడ్డి,జడ్పీటీసి మేఘమాలగుప్తా,మండల ప్రత్యేక అధికారి సుధారాణి,తహశీల్దారు రమాదేవి, ఎంపిడిఓ ఉమాదేవి. ఉప సర్పంచ్ టి రాజేందర్, మండల కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పి రఘునాథ్‌రెడ్డి, ఆనందం, సురేందర్,పెంటయ్య, శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్,బాదాం శ్రీనివాస్‌గుప్తా,సత్యానందస్వామి పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

**శంకర్‌పల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో శివ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ భక్తి శ్రద్దలతో జరిగింది. ఈ మహా పడి పూజలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇన్‌ఛార్జి భీమ్ భరత్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆయనను పడి పూజ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. మహాపడి పూజలో పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామ స్మరణతో మారు మోగింది.



యాచారంలో 'ప్రజా పాలన' గ్రామసభలను ఆయన ప్రారంభిస్తున్నా ఎంపీపీ ప్రభాకర్

## ప్రతి నిరుపేదకు పథకాలు అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం : ఎంపిపి

**బంట్వారం, డిసెంబర్ 28 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ప్రభాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మాలసోమారం, మద్వపూర్ గ్రామాల్లో 'ప్రజా పాలన' గ్రామసభలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలకుల పుణ్యమా అంటు రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేవన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన కాంగ్రేస్ ప్రభుత్వం రాష్ట్రంలో అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాల నుండి వంచించబడకుండా, అందరికి అందించాలని ఈ గ్రామ సభలను నిర్వహిస్తుందని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయుత పథకాలకు అర్హులైన లబ్దిదారులు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, స్థానిక తహాసీల్దార్ ప్రవీన్‌కుమార్, సుపరిండెంట్ సుశీల్‌కుమార్ షిండే, ఇతర అధికారులతో పాటు సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, గోవింద్‌రెడ్డి, నర్సిములు, మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు పీ వెంకటేశం, డీసీసీ కార్యదర్శీ రంగారెడ్డి, సీనియర్ నాయకులు పీ యాదగిరి, ప్రభాకర్, వీరేశం, పంది వెంకటయ్య, ఇసాక్, ఆలంపల్లి శ్రీనివాస్, ఎల్లయ్య, సిద్దిరాములు తదితరులు పాల్గోన్నారు.

## వెల్జాల్ గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తులు స్వీకరణ

**తలకొండపల్లి డిసెంబరు28,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన అభయాహస్తం దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ సంగీత శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ ఎంఆర్ఓ రంగారెడ్డి,జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబూర్ రోహేమాన్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు అర్హులైన నిరుపేదలందరూ ఉపయోగించుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,పిఆర్ ఎఈ విద్యాసాగర్,ఎలక్ట్రిసిటి ఎఈ కటార్య నాయక్, ఆర్ఐ మంజుల,ఎఈఓ శిరిష,ఈసి కృష్ణయ్య,ఎఎన్ఎం సువర్ణ సంబంధిత అధికారులు,ఆశావర్కర్లు,నాయకులు,వార్డు సభ్యులు యాదయ్య,విజయ్ కుమార్,నాయకులు అశోక్ ,బుచ్చ య్య, రాజు, కృష్ణయ్య గౌడ్,అంజిరెడ్డి,జంగయ్య, పాపయ్య ,రాజేందర్ రెడ్డి, షఫీ,రవి,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో :** మండల కేంద్రంలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి లబ్ధిదారుల నుంచి పెద్ద ఎత్తున దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పెరుమాండ్ల లలిత జ్యోతయ్య, చంద్రధన సర్పంచ్ కుమార్,జంగారెడ్డిపల్లి సర్పంచ్ వరలక్ష్మి రాజేందర్ రెడ్డి,ఎంపిడివో శ్రీకాంత్,తహసీల్దార్ రంగారెడ్డి, కార్యదర్సులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో సుపరిపాలన అందిస్తాం

**ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**చౌడపూర్ డిసెంబరు28,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను బీఆర్ఎస్ పట్టించుకోలేదని,కొత్తగా ఏర్పాటైన కాంగ్రేస్ ప్రభుత్వంలో ప్రజలకు సూపరిపాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రం,చౌడపూర్ తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభయాహస్తాం ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను ప్రారంభించి,ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలన దరఖాస్తుల్లో మహాలక్ష్మీ,రైతు భరోసా,గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,చేయూత పథకాల కొరకు అర్హత ఉన్న వాటికి ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని ,జనవరి 6వ తేది వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,డిసిసి ఉపాధ్యక్షుడు భీమ్ రెడ్డి,ఎంపిపి సత్యహరిచంద్ర,తహసీల్దార్ ప్రభులు,మండల ప్రత్యేక అధికారి ఉపేందర్,మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్,కనుమూరి ఆనందం,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య,సర్పంచ్ రంగారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివరాం నాయక్,సలీం,రాము,కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల వెలువ

**మర్పల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త :** ఆరు గ్యారంటి పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం గురువారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.మర్పల్లి మండలంలోని మల్లికార్జునగిరి, బిల్‌కల్,గురంగట్టుతాండా,శాపూర్‌తాండాలో గ్రామసబలు నిర్వహించారు.ఉదయాన్నే అధికారులు తమ తమకు కేటాహించిన గ్రామాల కుచేరుకొని ఇంటింటికి గ్యారంటి పథకాల దరకాస్తు ఫారాలను అందజేశారు. కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులను తీసుకు న్నారు. మహీళలు అధిక సంఖ్యలో వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో తసిల్దార్ ఫణేష్,ఎండీఓ రాజమల్లయ్య, స్పెషల్ అధికారి అనిత,ఆర్ఐ దశరత్,ఎఇశ్రావణ్‌కుమార్ వివిద శాఖల అధికారులు పాల్గోన్నారు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తమ సాబ్బందితో పర్యవేక్షించారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**మర్పల్లి డిసెంబర్ 28 ప్రభాతవార్త :** మర్పల్లి మండలంలోని మల్లికార్జునగిరిలో గురువారం నాడు అధికారులు ప్రజావాణీ ప్రారంబించిన సందర్భంగా కాంగ్రేస్ పార్టీ నాయకులు కృష్ణరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రవెందర్,మదుకర్ శ్రీనివాస్,సంజీవరెడ్డి,పలువురు ముఖ్యమంత్రి, చిత్రపటానికి పాటాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రేస్ హాయంలో ప్రజలకు అంతా మెలు జరుగుతుందని నేటితో ప్రజాపాలన ఆ్రపరంభమైందని ఇచ్చిన గ్యారంటి పథకాలను ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని వారు అన్నారు.

## కీసరలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**కీసర,డిసెంబరు28,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 138వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రమైన కీసరలో మండల పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1885 సంవత్సరంలో పుట్టిన కాంగ్రెస్ పార్టీ 138 సంవత్సరాలుగా ఈ దేశానికి ఎన్నో సేవలు చేసిందని బ్రిటిష్ ప్రభుత్వంలో పుట్టిన పార్టీ ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వ్యతిరేకంగా పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో తన వంతు పాత్ర పోషించిందని, ఎంతో మంది నాయకులు అమరులైన గానీ వెనుకా డకుండా స్వాతంత్రోద్య మంలో పాల్గొన్న చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు.ఈ కార్యక్ర మంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కందాడి శివ రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్,నాయకులు ప్రవీణ్,ముత్యాలు,చిక్కుడు రమేష్,దయానంద్‌గౌడ్,జంగయ్యయాదవ్,వేణు పాల్గొన్నారు.

# అవినీతికి అస్కారం లేకుండా గ్రామ సభల్లోనే లబ్దిదారుల ఎంపిక

**ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి**

**చేవెళ్ళ, డిసెంబర్ 25, ప్రభాతవార్త** అవినీతికి అస్కారం లేకుండా గ్రామ సభల్లోనే లబ్దిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం ముడిమ్యాల గ్రామంలో 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అర్హులైన వారికి మాత్రమే లబ్దిచేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రేస్ ప్రభుత్వం మందడుగు వేసిందన్నారు. అర్హులైన వారికి రెషన్ కార్డులను అందజే స్తామన్నారు. జనవరి 6వతేది వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇంది రమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల లబ్దిదారుల కోరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజలకు నేరుగా ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తుందన్నారు. ముడి మ్యాల సర్పంచ్ శేరి స్వర్ణలత, ఎఇఓ తులసీ, గ్రామ స్తులు పాల్గోన్నారు.



ముడిమ్యాల గ్రామ సభలో లబ్దిదారుల నుండి దఖాస్తులు స్వీకరిస్తున్న ఎఇఓ తులసీ, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి



కాంగ్రేస్ పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మండల వైస్ ఎంపిపి శమంత, పార్టీశ్రేనులు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**కందుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 139 అవిర్భావ దినోత్సవాన్ని కందుకూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నేదునూరు గ్రామంలో మండల పరిషత్ వైస్ఎంపిపి జి శమంతప్రభాకర్‌రెడ్డి పార్టీ పతాకాన్ని అవిష్కరించగా పార్టీ శ్రేనులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైస్ఎంపిపి మాట్లాడుతు పరాయిపాలకుల కబందహస్తాలలో ఉన్న భారతదేశాన్ని కాంగ్రేస్ పార్టీ నాయకత్వంలో విముక్తి లబించిందని అదేవిదంగా సమైంక్యరాష్ట్రంలో కుల కుట్రలవలన నిరాదరణకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రజల అకాంక్షలకు అనుగునంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాదక బాదకాలను ఓడ్చి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రేస్ నాయకులు, అప్జల్‌బేగ్, వరికుప్పల బాబు, గంగుల సురేందర్‌రెడ్డి, ఎస్ మాధవరెడ్డి, రాములుగౌడ్, సంజీవ, శంకర్, రాములు, సుదర్శన్‌రెడ్డి, సురేష్, రసూల్, రాకేష్, జగన్, దర్శన్, నర్సింహ్మా, భాస్కర్, సద్దాం, మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి



నేదునూరు గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమాలలో పాల్గొన్న కెఎల్ఆర్

**కందుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలను మహేశ్వరం కాంగ్రేస్ పార్టీ నాయకులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ప్రజా పాలన తొలిరోజు గురువారం కందుకూరు, నేదునూరు గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి అయా కౌంటర్ల వద్ద ప్రజలనుండి అందుకున్న అర్జీలు ఏవి దమైనవి, ప్రజలకు కావలసిన అవుసరాలు ఏమి దేనిపైన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయి అనితెలుసుకున్నారు. ప్రజలనుండి వచ్చిన సూచన సమంజసమైనవని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందన్నారు. వైస్ ఎంపిపి శమంత, మండల కాంగ్రేస్ అధ్యక్షులు క్రిష్టానాక్, కె పాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, జి ప్రభాకర్‌రెడ్డి, అప్జల్‌బేగ్, గొరెంకల యాదయ్య, ఎంపిడిఓ వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో ప్రజా పాలన తొలిరోజు 2678 అర్జీలు

**కందుకూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాలు తొలిరోజు కందుకూరు మండలంలోని ముచ్చర్ల, దెబ్బడగూడ, నేదునూరు, పులిమామిడి, తిమ్మాపురం, రాచులూరు గ్రామాలలోన గ్రామ సభలు జరిగాయి. అయా గ్రామాలకు సంబందించి సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొని కార్యక్రమలను ప్రారంబించగా అధికారులు కార్యక్రమాల వివరాలను ప్రజలకు వివరించారు. మండలంలోని 35 గ్రామ పంచాయతీలలో ఉన్న 15732 నివాసాల ప్రాథిపదికన కౌంటర్‌లను ఏర్పాటుచేసి అధికారులు ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. మండలంలోని 35 గ్రామపంచాయతీల నుండి తొలిరోజు గురువారం 2678 అర్జీలు అందినట్లు ఎంపిడిఓ వెంకట్రాములు తెలిపారు. ఈ కార్యక్రమం జనవరి వరకు సాగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలకు పర్యవేక్షనాధికారులుగా ఎంపిడిఓ వెంకట్రాములు, తహసీల్దార్ గోపాల్, ఎంపిఓ సునీల్ వ్యవహరించారు.

## ప్రజాస్వామ్య విజయానికి మూల స్థంభం ఓటర్లే

**మొయినాబాద్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య విజయానికి చైతన్యవంతమైనటువంటి బాధ్యత కలిగినటువంటి ఓటర్లు మూల స్థంభం అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు పేర్కొన్నారు. తోల్కట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికలను (మాక్ పోలింగ్)ను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు వాణి సక్కుబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మాక్ పోలింగ్‌లో పాఠశాల విద్యార్థులు అందరు పాల్గొని ఓట్లు వేశారు. విద్యార్థులే అభ్యర్థులుగా, ఓటర్లుగా ఎన్నికల సిబ్బం దిగా విధులు నిర్వహించారు. ఓటు వేసి ప్రజా ప్రతినిధులుగా నిలబడి ప్రజాస్వా మ్యాన్ని, ఎన్నికల ప్రక్రియను విద్యార్థులు అనుభవ పూర్వకంగా తెలుసుకున్నారు. ఉదయం పదకొండు గంటలకు ప్రారంభమైన మాక్ పోలింగ్ ప్రక్రియ ఒంటిగంట లోపు ముగిసింది. రెండు గంటల నుంచి మాక్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మొయినాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామచంద్ర హాజరై విద్యార్థులను అభినందించారు. బాధ్యత కలిగిన పౌరుడు తప్పకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య విజయానికి సరైన నాయకుడిని ఎన్నుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజ మాన్యం, విద్యార్థులే ఎన్నికల సిబ్బందిగా ఓటర్లుగా అభ్యర్థులుగా నిలబడి విజయవంతం చేసినందుకు వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, పాఠశాల ఎస్ఎంసి వైస్ చైర్మన్ నరసింహులు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు బ్లెస్సి, వాణి సక్కుబాయి, మల్లారెడ్డి, రవీందర్, జి.సరిత, దుర్గామణి, పాఠశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## గ్రామ గ్రామాన ప్రజా పాలనలో విశేష స్పందన

**మొయినాబాద్, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం గురువారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి గ్రామ గ్రామాన విశేష స్పందన లభించింది. మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్ గౌడ్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజాపాలనలో పాల్గొని అర్హులైన వారందరు దరఖాస్తులు అందజేయాలని అన్నారు. గ్రామ గ్రామాన ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజల నుంచి సేకరిస్తున్న దరఖాస్తులకు మంచి స్పందన వస్తోందని అన్నారు. జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, ఎన్నికల కార్డు జిరాక్స్ కాపీలు జత చేసి సమర్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ గడ్డం లావణ్య, వార్డు సభ్యుడు కరుల భాస్కర్, మండల వ్యవసాయాధికారిణి రాగమ్మ తదితరులు పాల్గొని ఆరు గ్యారంటీ పథకాలు అమలుకు దరఖాస్తులు స్వీకరించారు.



బాధిత కుటుంబానికి సాయం అందజేస్తున్న దృశ్యం

## పెంటయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**యాచారం డిసెంబరు28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తాటిపర్తి గ్రామానికి చెందిన యాచారం పెంటయ్య కొంతకాలం అనారోగ్యంతో ఉండి నాలుగు రోజుల క్రితం మరణించారు.బాధిత కుటుంబాన్ని పిఎసిఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ సత్యనారాయణ పరామర్శించి భరోసా కల్పించారు.అనంతరం ఆర్థిక సహాయంగా 5వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బైకనీ మల్లేష్,కార్యదర్శి పొలమును పాండు,సీనియర్ నాయకుడు పరికిషన్ రెడ్డి,దార అంజయ్య,జోగు సత్తయ్య,దార నరసింహ,మల్లారి సంజీవ,యూత్ అధ్యక్షుడు అనిల్ గౌడ్,నీలం రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు చిత్రపాటని బహుకరించిన ఎంపిటిసి



ఎమ్మెల్యే ఆయిల్ పెయింట్ చిత్రాన్ని బహుకరిస్తున్న మాజీ ఎంపిటిసి యాదగిరి

**యాచారం డిసెంబరు28,ప్రభాతవార్త :** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి చేతి కుంచతో చిత్రికరించిన ఆయన చిత్రపటాన్ని బహుకరించారు. గురువారం నందివనపర్తి గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను మర్యాపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కొంగరి యాదగిరి ఎమ్మెల్యేకు చిత్రపటాన్ని బహుకరించినందుకు ఎమ్మెల్యే పార్టీ శ్రేణులు నాయకులను అభినందించారు.అంబేద్కర్ యూత్ వ్యవస్థాపకులు యువ నాయకుడిగా పార్టీలో ఎన్నో సేవలు అందించిన యాదగిరికి మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు ,గ్రామశాఖ అధ్యఓఉడు నేరే శ్రీశైలం గ్రామస్తులు ఆయన గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....పార్టీ కోసం కృషి చేసిన వారందరిని ప్రభుత్వం,పార్టీ గుర్తిస్తుందని వారికి సముచిత న్యాయం కల్పిస్తుందని పేర్కొన్నారు.

## యాచారంలో ప్రజాపాలన అభయహస్తాంకు విశేష స్పందన



నందివనపర్తిలో దరఖాస్తుదారులతో సర్పంచ్ ఉదయశ్రీ ,సెకరిటరీ శ్యామ్‌సుందర్ రెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు

**యాచారం డిసెంబరు28,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ప్రజాపాలన అభహ హస్తం 6 గ్యారంటీలకు విశేష స్పందన లభించింది.గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణకు భారీ సంఖ్యలో లబ్ధిదారులు హాజరైనారు.నోడల్ అధికారులు తహసీల్దార్,ఎంపిడివో,ఎంపివోల పరివేక్షణంలో సాగింది.ఆయా గ్రామాల్లో ప్రజలు లబ్దిదారులు,అధికారులు ఎంతో సమన్వయంతో సర్పంచ్‌లు ఎంపిటిసిలు,ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వాహనదారులు లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**విశ్రాంత న్యాయమూర్తి సాంబశివరావు**





కేసులను పరిష్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు

**చేవెళ్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** వాహనదారులు లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత న్యాయమూర్తి సాంబ శివరావు అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని మున్సిఫ్ కోర్టు ఆవరణలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో లోక్అదాలత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మండలాల్లో కేసులు నమోదైన 105 మందికి రూ.1,34, 500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని,అలాంటి వారు పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సీఐ సైదులు,ఎస్ఐ విఠల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఐదు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

**కీసర,డిసెంబరు28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఐదు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ కోరారు. గురువారం ఆమే మాట్లాడుతూ మహలక్ష్మీ,రైతుభరోసా,గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు,చేయూత పథకాల కోసం 1 నుండి 18వ వార్డులలో ఒక్కొక్క వార్డుకు మూడు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు లబ్దిదారుల నుండి దరఖాస్తులను తీసుకో వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య,డిఈ చిరంజీవులు,మేనేజర్ వెంకటేషం,కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్,మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపనబోలు స్వప్న హరిగౌడ్,గోగుల సరిత,మంగళపురి వెంకటేష్,కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్,వరగంటి వెంకటేష్,ముప్పు శ్రీలత రామారావు,గురవెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ యాదగిరిగౌడ్,వసుపతి రమేష్‌గౌడ్,మోర మౌనిక,రామారం శ్రీహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆరు గ్యారెంటీలు పక్కా అమలు**

**అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి**

**ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి**

**తాండూరు, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పక్కా అమలు చేస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి తెలిపారు. గురువారం తాండూరు పట్టణంలోని 2వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేసేందకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేపట్టిన రోజే ఆరు గ్యారెంటీలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలపై సంతకం పెట్టారని గుర్తు చేశారు. రెండో రోజు నుండే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకం కింద రూ.10లక్షల వరకు వైద్య సదుపాయం ప్రారంభించారని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.2500ల ఆర్థిక సహాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతు బరోసా కింద రైతు, కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సమాయం, ఇందిరమ్మ పథకం కింద నిరుపేదలకు ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక షమాయం, గృహ జ్యోతీ కింద 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అర్హులైన లబ్దిదారులకు తెల్ల రేషన్ కార్డుకు ధరఖాస్తు చేసుకునేలా ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహాలు నమ్మవద్దని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలను బాధ్యతగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ మధుబాల, సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, బాల్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, ప్రభాకర్‌గౌడ్, సంతోష్‌కుమార్, ఆయా వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి : ఎమ్మెల్యే



ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**చేవెళ్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించే దిశగా అధికారులు కృషి చేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం చేవెళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి అధ్యక్షతన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వ యంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. ప్రభుత్వం హామీలను అమలు చేయ డంలో అధికారుల పాత్ర కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయలక్ష్మి రమణారెడ్డి, ఎంపిడివో హిమబిందు, ఏడి స్వామి, చేవెళ్ల ఎస్ఐ వీరబ్రహ్మం, పిడబ్ల్యూఎస్ఎస్ ఏఈ గీతా స్రవంతి, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు శీలా, మాలతి మల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదమ్మ, హరికృష్ణ మల్లారి మల్లారెడ్డి, యాదమ్మ, స్వాతి శ్రీకాంత్ రెడ్డి, స్వరూప శ్రీనివాస్, మల్లేష్, శోభ, మహమ్మద్ గయాసుద్దిన్, సభ్యులు పాటి దామోదర్ రెడ్డి, నారాయణ, పుష్పలత, నాయకులు రాములు, శ్రీనివాస్, అంగన్‌వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పంచాయతి కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అప్లికేషన్ దరఖాస్తు తీసుకుంటున్న మున్సిపల్ చైర్మన్





ప్రజా పాలనలో భాగంగా లబ్దిదారుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర,డిసెంబరు28,ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా గురువారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి న్యూ హనుమాన్ నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ప్రజా పాలన ఐదు గ్యారెంటీల అప్లికేషన్ దరఖాస్తులను తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులలో ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉంటారని అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేంద్రకుమార్,మేనేజర్ చంద్రశేఖర్,కౌన్సిలర్లు గూడూరు సబిత ఆంజనేయులు,బిజ్జ శ్రీనివాస్,శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**కీసర,డిసెంబరు28,ప్రభాతవార్త:** కీసర మండల రైతులు ప్రాథమిక వ్యయసాయ సహకార సంఘం ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండల రైతులకు దీర్ఘకాలిక అప్పులు గొర్రెలు పెంపకం,డైరీలకు కలిపి 8 మంది రైతులకు రూపాయలు 45 లక్షలు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ రుణాలను రైతులు సకాలంలో చెల్లించాలని కోరారు.